దేముడు చేసిన

రాఘవేంద్రానికి ముప్ఫై సంవత్స
రాలు నిండి — వొకరోజు అయింది.
అతను — తన పుట్టినరోజు మర్చిపోయి
నందుకు బాధపడలేదు వచ్చే వయసును
తను కాదన్నా ఆపేది లేదు ప్రయా
ణం లో మైలురాళ్ళు - వెనక పడి మనం
ముందుకు పోతుంటే ఆనందం వేస్తుంది
బ్రతుకు — యెంత చేదయిన దయినా —
చివరకు పెడుతూం దంటే భయం
సహజంగా కలుగుతుంది అయితే తనకు
"బ్రతు కేమిచ్చింది" అని చాలాకాలంగా
ప్రశ్నించుకుంటే, నిరాశా, దుఃఖం
రెండు వైపులా నిలబడి, తనని టగ్
ఆఫ్ వార్ ఆడించాయి — అనే జవాబు
చాలా రోజులుగా వస్తూంది. యివాల్టి
రోజు ఆ ప్రశ్న వేసుకోబుద్ధి వేయలేదు—
రాఘవేంద్రానికి

చటుక్కున, నేను బ్రతుకులోంచి
కావాలని యెన్ని వదులుకున్నాను, అని
తర్కించుకోవడం మొదలుపెట్టాడు

న్యాయశాస్త్రంలో 'డిఫెన్సు' పార్టీని
రక్షిస్తుంది కాని జీవితంలో కూడా

మనుషులు

శ్రీరమణ

దాన్ని 'యింప్లిమెంట్' చేసుకుంటే — మనిషి ఆత్మరక్షణకు అలవాటుపడి పోయి — తుదిగా వ్యక్తిదూషణలోకి దిగి — ఆఖరికి, తన కష్టాలకూ, దుఃఖానికీ కారణం చుట్టూ మనుషులనీ, దేవుళ్ళనీ పేరు పేరునా దుయ్యబట్టడం ప్రారంభిస్తాడు

యెప్పుడైతే రాఘవేంద్రం 'అఫెన్సివ్'గా తర్కించుకున్నాడో — స్వంతం మీద — తెలియని జ్వాల చప్పున లేచింది.

అసలిక్కడ రాఘవేంద్రం గురించి రెండుమాటలు చెప్పాలి. చిన్నప్పుడు తల్లి — ఆ తరువాత తండ్రీ పోయి — బంధువుల ప్రాపకంలో పెరిగి — అదీ — వారి స్వార్థంకోసం పెంచబడిన, యువకులకు రాఘవేంద్రం వో ప్రతినిధి అసలు తల్లీ, తండ్రీలేని పిల్లల్ని బంధువులు చేరదీసి — యెందుకు పెంచి పెద్ద చేస్తారా అన్పిస్తుంది యిష్టం లేనివాళ్ళు తమ మానాన్ని తాము పోక — వాళ్లని — అయిష్టంగా — పెంచుతూండడం మన దేశంలో వో ఆచారం వాళ్ళు ప్రతీ

క్షణం ఆ అయిష్టత — విభిన్న రూపాల్లో ప్రదర్శించడం కూడా మానరు.

ఆ వింత వాతావరణలో పెరిగిన వాళ్ళు — అష్టావక్రుడిలా - నమ్మకం, ప్రేమ అనేదీ - వాటిరూపం యెలా వుంటుందో తెలియకుండానే పెరుగుతారు పెరిగినతర్వాత — వాళ్ళు మనుష్యుల్లో మంచితనం వుంటుందంటే — ఆప్యాయత అనురాగాల అంచులు దాటి ప్రవహిస్తూంటే — క్రొత్తగా, వింతగా చూస్తారు ఆ క్రొత్తదనం — పైగా శరీరావసరాలు - మరీక్రొత్తచేసి — ఆ అనుభవాలనుంచి - దూరంగా పారిపోయేటట్టుకూడా చేస్తుంది. సరిగ్గా రాఘవేంద్రం అదేమూసలో పెరిగి పెద్దవాడయ్యాడు. పెంచిన కాంతమ్మ గారు కన్నకూతుళ్ళకు, కొడుకులకు పెళ్ళి చేసింది, వాళ్ళు పిల్లలు కనడానికి యింటికి వస్తూంటారు, తిరిగి యెవరి దోవన వాళ్లు పోతారు.

రాఘవేంద్రంలో యేమూలో యిన్ని ఆవకతవకల మధ్య వుండుండి - అప్పుడప్పుడు యౌవనం తలెత్తి రగులుస్తూనే వుంది ఆ బాధ - తీరేదారిలేక అతను — మరింత ఛీదరపడి పోయేవాడు

రాఘవేంద్రంలో వస్తున్న మార్పులు కాంతమ్మకు తెలియనివి కావు అందుకే ఆవిడ అతని యౌవనం అనే క్రొత్తగా విత్తులేస్తున్న కలలమీద - చన్నీళ్ళు యెప్పటికప్పుడు చల్లుతూనేవుంది

"చూశావురా రాఘవా. మీ మామయ్య చెబితే విన్నారా? సరోజకు పెళ్ళి చేశారు వాడు ప్రేమించాడన్నారు నానాకోతాపెట్టు న్నాట్ట - యేకా ముండ లనీ తాగుడనీ - అది వొకటే గోల. ."

ప్రేమించినవాళ్ళు కొన్ని నిబంధనలు పాటించా లని అతనికి తెలియదు అలా అతనికి తెలియకపోవడం తప్పుకాదు

"అది సరే మన ప్రసాదం పెళ్ళాం - వొకటేపోరు నాల్గురోజులకోసారి పుట్టింటికి పోతా నంటుందట వాడి వుద్యోగం దానికి నచ్చలేదట...పైగా యీ విషయం విన్నావా?...నువ్వు అందగాడివి కావంటిట పూర్వంలో అందరూ రాఘవేంద్రం పెళ్ళాం అనేవా రా అమ్మాయిని"

రాఘవేంద్రానికి తన అందం గుర్తొచ్చింది. ఆఖరి ఆయుధం వుపయోగించనే వుపయోగించింది "నువ్వు పెళ్ళి చేసోక్కో బోకురా . యేదో నేనున్నంత కాలం నీ కేం రే పెవత్తో వచ్చి - నిన్నూ, నన్నూ నానా హింస పెడితే . మనిద్దరం.. "

రాఘవేంద్రానికి డోకు వచ్చినంత పనైంది సంసారం గురించిన 'మంచి రూపం' తెలియని అతనికి యీ బంధాలు భయంకరమైన వుచ్చు లనిపించాయి

తనకి అందంలేదు, మంచి చదు వేలేదు తనకి పెళ్ళయితే తనూ అందరిలాగా బాధ పడా లన్నమాట...పోనీ మానేద్దా మన్నా శరీరంలోపలి అగ్ని చల్లారడానికి

దారి తెలిలియలేదు. అస లీ ప్రపంచం అంతా తగులబడిపోతే బావుణ్ణని పించింది అతనిలో వున్న వొంటరి అంతా లావాలా రంకెలు వేసింది

*   *   *

చలపతిరావుగారు — నడుం వంగిన మనిషి ఆయన అజాతశత్రు వంటారు అందరూను తనకీ శత్రువులు వున్నారు అంటా డాయన అందులో మొదటి శత్రువు అనాకారి కూతురు సరస్వతి రెండోది ఆయన అసమర్థత యీ రెండూ ఆయన్ని నడుంవంచి యేడ్పిస్తున్నాయి రోజూ — కూతురుకు చదువు చెప్పించాడు — రోజూ కొంత సేపైనా కూతురు గురించి ఆలోచన దూరం చేసుకుందుకు. వోరోజు కమ్మాయి ట్రయినింగు పూర్తి చేసి — వుద్యోగం దొరక్క — యింటి లోనే వుండిపోయింది

తిరిగి సమస్య తీవ్రరూపంలో అను క్షణం కోత పెడ్తూంది మళ్ళీ ఆయన బాధ మొదలయింది ఆ బాధ మరీ తీవ్రమైనప్పుడు "యీ పీనుగని యెవ డైనా ప్రేమించకూడదా?" అనుకునే వాడు ..యేడాది కాచుకున్నా యేదీ జరగలేదు

యీ యేడా దంతా ఎవరో శపించి నట్లు అన్నీ అశుభాలే జరిగేయి ..పిల్ల లకూ తనకూ అస్వస్థత, యెంతకాలం నుండో రోగంతో తీసుకుంటున్న భార్య కన్ను మూయడం... పైగా తన రిటైర్ మెంట్...

అయితే కొన్ని రోజులకు సరస్వతి-వుద్యోగంలో చేరింది.

సరస్వతికీ తండ్రి కొచ్చిన వూహలు—కలలుగా వచ్చేయి లేచి చూస్తే దగ్గు తున్న తండ్రీ, ఖాళీ కూరలబుట్టా — బోసిమెడ — జడుసుకున్న తన గుండెలు — ఛీ ఛీ నా బ్రతు కేమిటి — అనుకుంది

ఆ మరునాడు యింటిపన్ను కడు తూంటే చలపతిరావుగారికి రాఘవేంద్రం కన్పించాడు — ఆఫీసులోంచి వస్తూ చలపతిరావు యింటిమీద జప్తు రాకుండా రాఘవేంద్రమే సహాయం చేశాడు, తన స్నేహితులతో చెప్పి

ఆయన రాఘవవేంద్రాన్ని యెంతో మెచ్చుకున్నాడు, యోగక్షేమా లడిగి పిల్ల లెందరు బాబూ అన్నాడు అంతే... రాఘవేంద్రం జవాబు — చలపతిరావు గారిని ఆ సాయంకాలం — కాంతమ్మగారి యింటిముందు వాలేటట్టు చేసింది

కాంతమ్మగారు రాఘవేంద్రం పక్కన లేకపోతే ఆ పక్షిని ఆ క్షణాన్నే తోలే సేది ఆయన "నీకు నచ్చితేనే" అంటూ కాళ్ళూ కడుపూ పట్టుకోవడంతో "సరే వస్తాంలేండి" అంది

మరునాడు చలపతిరావుగారు వచ్చి కూడావుండి రాఘవేంద్రాన్నీ, కాంతమ్మ గారినీ తీసుకువెళ్ళి — సరస్వతిని చూపించాడు

రాఘవేంద్రం బ్రతు కంటే యెంత జడుసుకున్నా – తనని ఆడఅవయవాలూ –వూహలూ రెచ్చగొడుతూంటే–గాలిలో తేలిపోయాడు. యెటూ – యేమీలేని ఆ బ్రాహ్మడి ఆర్ద్రిత – కాంతమ్మగారికి వెగటుగా వుంది

"నా మొహంలా వుంది – గెడ కర్రలా అ దేం రూపు "

ఎలాగో అలాగ నీ కంటగట్టాలని ఆ ముసలాడి వుదేశ్యం నీ కేం నిక్షేపంలా గున్నావు – యిదికాకపోతే యింతకు మించిన మంచిపిల్ల దొరక్కపోతుందా– నువ్వు చేసుకుంటా ననాలే కాని, నువ్వు అనకుండా నే నెందుకు చూడ్డం అనికాని యీసరికి నీకు వో దీపంలాంటి పిల్లని చూసి ముడెయ్యకపోదునా...ను వ్వేమంటావో నని ..

వెనకోసారి యెవరితోనో కాంతమ్మ "వాడేం బాగుంటాడని పెళ్ళవుతుంది" అన్న మాటలు – వెనుకగా విన్న రాఘవేంద్రం యీ క్షణాన గుర్తుకుతెచ్చుకోలేకపోయాడు. నా బ్రతుకు నేను బ్రతుకుతున్నానా లేదా అనుకున్నాడు చిరాగ్గా

మరునాడే కాంతమ్మ చలపతిరావుకు నిరాశ జవాబుగా పంపించింది

ఇప్పుడైనా రాఘవేంద్రం బ్రతుకు వెనక్కువెళ్ళి చూసుకోకపోను కానీ యిన్నాళ్ళకు అతను పనిచేసే స్కూల్లోకి సరస్వతి ట్రాన్స్ఫర్ అయిరావడంతో అతని మనసు తిరగమరగ పడింది... రూపాయ బిళ్ళలా – తనూ బాధపడపోను...కానీ సరస్వతే చెప్పిందో – యెలా తెలిసిందోగాని – స్కూల్లో తనతో పనిచేసే జనార్దనంగారు ఆప్యాయంగా యింటికి తీసుకువెళ్ళి నల్గురు పిల్లల తల్లి, ఆయన భార్య అయిన వరలక్ష్మిగారితో కలిసి ఆ విషయం అడిగారు

' సరస్వతిని నువ్వు చూస్తున్నావుట కదూ ''

''ఆ. చాలా రోజుల్నించి''

"మరేం''

"అంటే''

"చేసుకోలేకపోయావూ "

''యేమిటి చేసుకోవడం "

"యేం, ఆ అమ్మాయి కేమయ్యా ? భగవంతుడు మనకు తగ్గవాళ్ళను యేరే మనకు పదేస్తాడు "బాగాలేదన్నావట " నువ్వు బాగున్నావేమిటి చెప్పు ... పోనీ యివ్వాళ చూడు ముప్పై యేండ్లు వచ్చి పెళ్లిలేకుండా యేం బ్రతు కది?"

రాఘవేంద్రానికి కోపం వచ్చింది

''పెళ్లి లేకుండా బ్రతకలేనా"

''సంతానికయితే బ్రతకొచ్చు నువ్వంటే ప్రేమించేవాళ్ళు – యెప్పుడూ వుండడంకోసం, ఆ సంపద వృద్ధికోసం పెళ్ళాం.. తద్వారా పిల్లలు వుండి తీరాలి "

"నన్ను చాలామంది– మా అత్తయ్య అభిమానిస్తోంది'' అమాయకంగా చెప్పినట్లు చెప్పేడు రాఘవేంద్రం –

"మీ అత్తయ్య!...నువ్వు విడిచి పోతా వని భయం"

"యేం కాదు" అనాలనుకున్నాడు...?

"నల్లగా వుందా...ను వ్వెరుపేమిటి? గంతకు తగ్గ బొంత — కూతురు పెళ్ళి చూసుకోకుండా చచ్చిపోయేడు కదయ్యా ముసిలాడు పాపం—

"ఆమాట కొస్తే నువ్వే చంపావన్నా తప్పులేదు."

"నేమకాదు" అప్రయత్నంగా గట్టిగా అన్నాడు

"నువ్వే నువ్వే...పెద్ద హీరో నను కుని..."

కళ్ళు గిర్రున తిరిగాయి తనని నలుగురి ముందూ సిగ్గుపడేటట్టు చేసిన సరస్వతిని ఎన్నో తిట్టాలనీ, గట్టిగా బుద్ధి చెప్పాలనీ వెళ్ళాడు—

వెళ్ళేటప్పటికి—సరస్వతి యింటిలో మంచంమీద పడుకుని యేడుస్తోంది... వెక్కి వెక్కి... పెళ్ళి అవలేదనే కాబోలు... యేం చెయ్యాలో తోచింది కాదు... యేడుస్తోం దని అనుకోగానే అతనిలో జాలి అడుగులు కదుపుకుంది. వెంటనే అత్తయ్య పక్కింటావిడతో "వీడికి పెళ్ళేమిటి—కోతిగాడు'' అన్న విషపు మాటలు రగిలి — పౌరుషం తలెత్తింది

కొంచెం దగ్గరగా వెళ్ళి "మీరు" అన్నాడు ఆ అమ్మాయి హడలిపోయి యిటు తిరిగి — రాఘవేంద్రాన్ని చూసి "మీరు'' అని వూరుకుంది

రాఘవేంద్రం పూనకం వచ్చినట్లు మాట్లాడాడు "క్షమించండి — మిమ్మల్ని యింతకాలం బాధ పెట్టాను అసలు

మిమ్మల్ని నే నేమీ అనలేదు - అన్నీ మా అత్తయ్యే !"

సరస్వతి ఆశ్చర్యంగా వింటోంది. తను యధాలాపంగా వరలక్షమ్మగారితో చెప్పిన సంగతి యితని కెలా తెలిసిందా అని.

"నిజంగా చెప్తున్నాను - మీ రంటే నా కయిష్టంలేదు - నే నేం అందగాణ్ణా - మీరు అందంగా లేరనడానికి -" ఆమెలో చాలాకాలంగా నిద్రపోయిన ఆశ లేచి సరసరాల్నీ తీపితో ముంచుతోంది. ఆ ఆనందంలో దుఃఖం రెండింతలయ్యింది.

"యేడవకండి. నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను. రేపు అన్నివిషయాలు మాట్లాడుకుందాం...వస్తాను -"

మాటలు రాని చిత్తరువే అయింది సరస్వతి.

"దీంతో అత్తయ్యా, అందరూ వో కాలిక్కి వస్తారు - లేకపోతే" అనుకున్నాడు.

"రాఘవేంద్రంగారా వచ్చింది లేక - దేవుడా" అనుకుంది సరస్వతి ఆనందం చేత నిస్పత్తువగా...

కాదు మన మందరం దేముడు చేసిన మనుష్యులం...అని తెలియ జెప్పాడు రాఘవేంద్రం.